పశ్చాత్తాపము: ప్రాణత్యాగము

వేదము సదాశివయ్యగారు

౧

"శర్మా, శర్మా" అను పిలుపుతోఁ దలుపు దట్టుచున్న శబ్దము వినఁబడెను. నేనును అప్పుడే నిద్రమంచము దిగి నోటిలో పుల్ల నుంచుకొని బయటివసారాలోనికి వచ్చితిని. డాక్టరు శర్మగారి గుమ్మమున పురుషవ్యక్తి యొకఁడు తలుపుదట్టుచు పిలుచుచుండెను. వాకిట జట్కా నిలిచియుండెను. తలుపు దెఱవఁగానే ఆవ్యక్తి లోపలఁ బ్రవేశించెను. జట్కావాఁడు సామాను దించి వారి వసారాలోవేసి, బాడుగడబ్బులు చేత వేసికొని పోయెను. నేను ముఖప్రక్షాళనముముగించి ప్రాతఃకాలసంధ్యావందనమునకు పాత సబ్ కోర్టు దగ్గఱనున్న పాపమ్మ కాఫీహోటలునకుఁ బ్రయాణమైతిని. దారిలోఁ బోవుచుండఁగా డాక్టరుగారి హాలులో ఇంటివారందఱును జేరి కలవరపడుచుండిరి.

"తొందరపడకండి, గోలపెట్టకండి" అని వారింటికి వచ్చిన యతిథి యోర్పు జెప్పుచుండెను. నేనును వారి వసారాలోనికి బోయితిని. డాక్టరుతల్లిగారును, భార్యయు, మేనత్తయు నిలుచుండి యుండిరి. ఆయతిథి డిస్పెన్సరీ రూము తలుపుదట్టుచు, "శర్మా, శర్మా" అని బిగ్గఱఁగాఁ గేకలువేయుచు, తలుపుసందులో నుండి తొంగితొంగి చూచుచుండెను. నేను డాక్టరుగారి తల్లిగారితో "ఏమిటండీ, పున్నమ్మపిన్నిగారూ, అలా తలుపు బ్రద్దలుకొడుతున్నారు? ఏమిటీ మీాకన్నా, వదినెగారు దిగాలుపడ్డట్టు తోస్తున్నది!" అంటిని.

పున్నమ్మ—ఏమిటో, బాబూ, సత్యనారాయణా, రాత్రి ఎక్కడో వైద్యానికంటూ వెళ్లాడు. పన్నెండువేళాక వచ్చాట్ట! వాడి పెళ్లామే తలుపు తీసింది. అది వాకిట ఉన్నది. వాడు వెళ్లి ఈమందులగదిలో పరున్నాడట! చెన్నపట్నంనుంచి మా ప్రకాశరావు, మా వాడి తోడల్లుడు ఇప్పుడే వచ్చాడు మెయిలు దిగి. ఎంత పిలిచినా తలుపు తీయడం లేదు. ఎన్నడూ మొద్దునిద్ర పొయ్యేవాడు కాడు.

నేను—ఏమిటబ్బా ఈచిత్రం! అన్నగారు మహా మెలకువ గలవారే.

అని తలుపు దట్టుచు "అన్నగారూ, అన్నగారూ" అని కేకలు వేసితిని. జవాబు లేదు. ఇంతలో ఇరుగుపొరుగువారు ప్రోవుపడ్డారు. తిరిగి చూచునంతలో తీర్థప్రజ యైనది. ఎదుటింటి ప్లీడరు రామసోమయాజులుగారు బిఱబిఱ వచ్చి,—

"ఏమిటి ఏమిటి సమాచారం?" అన్నారు. నేను సంగతి సందర్భములు చెప్పితిని. ప్లీడరుగారికిఁ గలిగిన సందేహము ఆయన ముఖమునందును, కన్నులలోను, ఆలోచనాపరత్వమునను గోచరించినది.

"బలవంతానైనా తలుపు తెఱిపించాలి మఱీ! నాకేమిటో అనుమానంగా వుంది. గడియ లోపల వేసివుండటంచాత మనిషి లోపల వున్నాడు-సందేహం లేదు. గంటన్నరనే పణ్ణుంచి గాభరాతో కొట్టుకొంటూవుంటే తలుపు తెఱవకుండాపోవడ మేమిటే! నిద్రైనా అంత మెలుకవ లేకుండా వుంటుందా ?"

అని యనుచుండఁగానే డాక్టరుగారి కాంపౌండరు మామూలువేళకు వచ్చెను. ప్లీడరు సోమయాజులుగారు అక్కడస్థితి చెప్పి వడ్రంగి నొకనిని పిలుచుకొని రమ్మనెను.

కాంపౌండరు పరుగు పరుగున వెళ్లి కొన్ని నిమిషములలో వడ్రంగిని సాధనసామగ్రితో వెంట నిడికొని వచ్చెను.

"ఈ డిస్పెన్సరీహాము తలుపు తెఱవాలోయ్" అన్నారు ప్లీడరుగారు.

"చిత్తం" మని అతఁడు రెండు మూఁడు నిముసములలోనే తలుపు దెఱచెను.

ప్లీడరుగారు, ప్రకాశరావుగారు, నేను, పున్నమ్మగారు ఇంకా ఇద్దఱు ముగ్గురు ఆ గుంపులోనివారు లోనికి వెళ్లితిమి. డాక్టరు పట్టుమడతమంచముమీఁదఁ బడి నిద్రించుచుండెను. ప్రకాశరావు మంచమును సమీపించి—

"ఏమిట్రా, శర్మా, ఇంత దయ్యపునిద్రా?" అని మేల్కొల్పెను, పలుకఁడు. పొర్లించెను-శ్వాసము లేదు.

"ఇదేమిటి, ఈవిపరీతం" అనుచు విషాదాశ్చర్యములతో, డగ్గుత్తుకతో కన్నీరు నించెను. పున్నమ్మగారు, "అబ్బాయీ, కొంప ముంచితివిగదరా!" అని చాపు కేక వేసి గోడు గోడున నేడ్చుచు కుసల్లునఁ గూలఁబడెను. హాలులోనుండి రంగమ్మ, "ఏమిటండీ, అత్తయ్యా" అని పెద్దపెట్టున నేడ్చి, నఱికిన చెట్టువలె నేలఁ ద్రెళ్లెను. ఇల్లంతయు నల్లకల్లోలమాయెను. గుండెజబ్బన్నారు కొందఱు; వేదాంతాలు చెప్పినారు కొందఱు; డాక్టరుగారి మంచితనాన్ని కొనియాడినారు కొందఱు; భార్యవైధవ్యమునకు వగచినారు కొందఱు; తల్లిగారి కాల్నాటిన మనుగడకు జాలిపడ్డారు కొందఱు. ఈ వార్త బెజవాడ నాల్గుమూలల పొగవలె నావరించినది. డాక్టరుగారి స్నేహితులు వచ్చినారు. వచ్చినారు బంధువులుగూడఁ గొందఱు. సర్కిల్ ఇన్స్పెక్టరు రామానుజులునాయఁడుకూడ సర్రున సమయానికి సైకిల్‌మీఁద వచ్చి దిగినాఁడు. వింతయుఁ జింతయు నారంగము నాక్రమించినవి. వచ్చినవారు, ఆబాలవృద్ధము, విచారసాగరమున మునిఁగినారు; పంచాయతీ జరిపినారు; గుండెజబ్బని నిర్ణయించినారు; దహనసంస్కారమునకుఁ గొనిపోయినారు.

౨

మఱునటిదినము సంచయనము జరగలేదు. "డాక్టరుగారి అన్నకొమారునకు బాపట్లతాలూకాలోని పెద్దచెఱుకూరికి టెలిగ్రాము

ఇచ్చినాము. అతఁడు వచ్చేదాఁక కర్మ ఆపి పెట్టవలసిన" దన్నారు అపర కర్మాధికారులు. డాక్టరుగారితల్లిని, భార్యను ఓదార్ప లేక మహా క్షోభపడుచున్నాఁడు ప్రకాశరావు. డాక్టరు గారిమేనత్త శాంతమ్మ వంటవసారాలోనుండి వచ్చి,

"వదినా, దిగినమటుక్కు- ఎంగిలి బడు దూలే. అమ్మాయీ, రంగడూ, లే—నిన్నం తా కఠినోపవాసమే కదా? పోయినవాళ్లతో మనం బోతామటమ్మా? ప్రకాశరావూ, రా బాబూ! పన్నెండేశారు."

బయటివసారాలో నాతో మాట్లాడుచు కూర్చుండిన ప్రకాశరావుగారు ఉస్సు రని నిట్టూర్పువిడుచుచు లేచి, "ప్రాణ మున్నంత వఱకు ప్రాశన తప్పదుకదా?" అనుకొనుచు, నాతో "సెలవు" అని హాలులో అడుగుఁ బెట్టెను. నేనును లేచితిని.

పోస్టుమాను వచ్చి,

"అయ్యా, ఇక్కడ కొండనుది సూర్య ప్రకాశరావుగా రున్నారా?" అనెను.

ప్రకాశ—"జా బేమన్నా వచ్చిందా?

పోస్టు—" ఔనండి. రిజస్టరు ఉత్తర మండి."

పోస్టు బంట్రౌతు రసీదులో సంతకము చేయించుకొని, ప్రకాశరావుగారికి జా బందిం చి వెళ్లెను.

ప్రకాశ—"ఇదేమి, మద్రాసునుంచి రీడైరెక్టు అయిందే! వీడే రాశాడు!"

అని కవరు చించి, జాబును పాఱఁజూచు చుండెను. నేను సెలవుగొని ఇంటికి వెళ్లితిని.

3

నాఁటి సాయంకాలము వెలుపలినుండి ఇంటికి వెళ్లితిని. గుమ్మములో నడుగుఁ బెట్ట గానే సావడిలో పిల్లవానికిఁ బాలిచ్చుచుఁ గూర్చుండియుండిన నాభార్య-

"డాక్టరు శర్మగారి తోడల్లుడు ప్రకాశ రావుగారు మిమ్మల్ని రమ్మన మని కబురు పంపారు. ఇందాకనే వచ్చి వెళ్లాడు మనిషి" అన్నది.

నేను వెంటనే శర్మగారింటికి వెళ్లినాను. ప్రకాశరావుగారు అరుగుమీఁద స్తంభము నకుఁ జేరగిలఁబడి నాకై యెదురుచూచు చుండిరి. నన్నుఁ జూచుసరికి—

"సత్యనారాయణగారా! మీ కోసమే కాచుకున్నాను-రండి" అనిరి ప్రకాశరావు గారు.

బయటఁ దిరిగివచ్చిన ఆయాసము, ఈ జరిగిన విపత్తువలనఁ గలిగిన విషాదము ము ప్పిరిగొన, గాఢముగా విశ్వసించుచుఁ గూర్చుం డితిని.

"మీరు మంచివారనిన్ని, ఆ ప్తకోటి లోనివారనిన్ని నమ్మి ఒక పరమరహస్యం చెప్పదలచుకొన్నాను. పెదవి యేమాత్రం జాఱినా కొంప లంటుకుంటాయి."

"అన్నగారు నన్ను బాగా యెఱుగరు. శర్మగారూ, నేనూ జీవికాజీవికల్లా వుండే

వారము. నేను ఈ హైస్కూల్లో సెకెండ్ అసిస్టెంటుగా వచ్చి మూడేళ్లకు పైబడ్డది. శర్మగారూ నేనూ ఒకేపర్యాయము వచ్చామన్న మాటే యీవూరికి. అప్పణ్ణుంచి ఒక తల్లికడుపున పుట్టినవాళ్లకంటే ఎక్కువగా వుండేవారము. నాసమాచారం పున్నమ్మ పిన్నిగార్నడగండి- తెలుస్తుంది" అంటిని.

ప్రకాశరావుగారు నా వైపునకు కొంచము జరిగి పరమరహస్యమయిన ముక్కలు రెండు నాచెవిని బడవేసి, "ఏకాంతంగా చూచుకొని తెల్లారకట్టే నాకందించండి" అని నాచే నొక కాకిత ముంచెను. నేను 'చిత్త'మని దానిం గ్రహించి, క్షణభంగురమగు జీవితముం గుఱించిన చర్చతో కొంతసేపు గడపి, సెలవు పుచ్చుకొని ఇంటికి వెళ్లితిని. ఆ కాకితము నెప్పు డెప్పుడు విచ్చిచూతమా యను నాతురతయుఁ, గుతూహలమును నా గుండెలోఁ దూఱి గందరగోళ పెట్టుచుండెను. అప్పటి నాచిత్తవృత్తిని జెప్పలేను. ఈశ్వరాస్తిక్యమును గుఱించి తర్కమునంతయు వ్యయించి, సిద్ధాంతీకరింపలేక, తుదకు 'అవాఙ్మానసగోచరము', 'అనిర్వాచ్యము' అను ముక్కలలో వేదాంతసారము తేల్చినట్టు నేనును 'అనిర్వాచ్య' మని ఒక్కముక్కలో నా చిత్తవృత్తిని మనవిచేసెదను. భోజన మయినది- బయటి వసారాగదిలోఁ బ్రవేశించి పడకకుర్చీలో బడితిని. ఇంటివారందఱు పరుండు వఱకు ఏదో గ్రంథము చదువుచున్నట్టు నటించితిని. నే నాతురపడుకొలఁది కాలమునకు వేగముతగ్గినది. పదిగంటలయినది. రొండిలోని కాకితము తీసి, విచ్చి చదువ మొదలిడితిని. ఒక్కొకమాటయు నాగుండె నీరుచేయఁదొడఁగెను. అప్పటి నా హృదయమును మహాప్రళయ సముద్రమధ్యగత నౌకకుఁ బోల్పవచ్చును. అప్పుడే జాబున కొకనకలు వ్రాసితిని.

ఆరాత్రి నెట్లు గడపితినో నేనే యెఱుఁగుదును; నావలె మనఃక్షోభ మందువారు నెఱుఁగుదురు. ఉదయమే ప్రకాశరావుగారికి కాకితమును వాపసుచేసితిని. నాకడ నున్న నకలును ప్రచురణార్థము "భారతి"కి పంపితిని.

౪

ఆజాబిది:

"అన్నయ్యా, చరమప్రణామములు.

బాంధవ్యమునకన్న పరస్పర మైత్రియే మనలను చాలకాలముగ నడుపుచున్నది. శీలసంరక్షణము నెడ జాగ్రత్తగ నుండువారిలో నే నొకఁడనని నీ వెఱుఁగుదువు. శీలాభిజాత్యములనుగుఱించి నేను వ్రాసిన పిట్టకతలు, వ్యాసములు నీ మెచ్చు వడసినవి. 'నాకు శీలమునుండి చ్యుతియా? పతనమా?' యని యహంకరించుచుంటిని. నా అహంకార మడఁగినది. నీవు నాకు సహృదయుఁడవు. నా జీవిత చ్యుతిని గూర్చిన గోప్యము నీ హృదయ కరండమున భద్రపఱుచుచున్నాను.

నా సహాధ్యాయి, రంగాభట్ల శ్రీధర శాస్త్రినీకును బరిచితుఁడే. ఆతఁడు ప్లీడరీ చేయుచుండెనుగదా? ఈమధ్య అజీర్ణవ్యాధి

పీడితుఁడుగ నుండెను. నేనే వైద్యము చేయుచుంటిని. వారికి నాకు అరమరికలు లేవు. ఆతనిభార్య సుందరమ్మయు, నేనును సోదరన్యాయమున కూర్మితో మెలఁగెడివార మని నీవు నెఱుఁగుదువేమో? శాస్త్రి చికిత్సకై తఱచు వారింటికి వెళ్లవలసివచ్చుచుండెడిది. అప్పుడప్పుడు తఱచుగానని యే చెప్పవచ్చును. వారు ఆలుమగలు బలవంతముచేసి నన్ను భోజనమునకు నిలిపెడువారు. సుందరమ్మ నాతో చాల స్వేచ్ఛగా అభేదప్రతిపత్తితో మెలఁగుచుండెడిది. 'చెల్లెమ్మా' యని పిలుచుచుండిన నానాలుకకు పక్షవాతము కొట్టినది. మూఁగసైగలు మొదలుపెట్టితిని. నా హృదయమే మాఱినది. నా చూపులలో, మాటలలో మఱుఁగుతఱుగు లేర్పడినవి. విషకిరణములు క్రక్కుచుండినవి. ఆమెయందు యథాపూర్వమే కాని మార్పగపడదు. ఆమెచనవును పురస్కరించుకొని ఏదేని వంకఁబెట్టి ఆమెను స్పృశించుచుండెడు వాఁడను. ఇంతేల: నాలో వాత్సల్యభావము మాయమై వక్రభావము మెండుకొనెను. అంతియకాదు: నాలోనుండిన దివ్యమూర్తియంతర్ధానముఁజెంది, ఆస్థానమున రాక్షసమూర్తి పీఠస్థుఁడైనాఁడు. నా చేయు వెకలిచేతలు, మాయమర్మములెఱుఁగని సరళహృదయ, సుందరమ్మ అప్రియముగా నెంచెడిది కాదు. కాని నా దుష్ప్రయత్నము, నా ప్రయోగము ఆమెయందు సాగుచున్నవని యే భ్రమపడితిని. శాస్త్రి యనుమాన పడలేదు. ఎట్లయిన సుందరమ్మను వలపించి లేవఁదీసికొని పోవలయు నను దుర్వృత్తి క్రమక్రమముగ నాలో పడుగుపేకల వలె నల్లుకొని పోవుచుండెను. గుండెజబ్బని శాస్త్రికి నిదానము చెప్పి నమ్మించితిని. ఆతనికి గుణము కలుగలేదు. ఒకటి రెండుమాఱులు ఏకాంతమున సుందరమ్మ మానసికవృత్తినిగూర్చి యడుగ నెంతయో గుండె నిబ్బరము చేసికొంటిని. అవకాశము లెన్నిసారులో దొరకినవి, కాని సాహసింపలేకపోయితిని. రూపముననే కాక గుణమునను ఆమె సుందరమ్మయే. ౧౫ దినముల నాఁడు నాదుష్కృతి తీవ్రరూపముం దాల్చినది. శాస్త్రికి చేసేత విషప్రయోగము చేసితిని. ఈ వీని ప్రతిబంధకము తొలఁగిన సుందరమ్మ నాదేయని భ్రమించితిని. శాస్త్రి ప్రాణోత్క్రమణ సమయమున నుండెను. నాపై ప్రణయదృక్కులను కడపటిసారి ప్రసరింపఁజేసి కనుమూసెను. "అన్నయ్యా, మీ బావను బ్రదికింపలేకపోయితివికదా? దైవదుర్విలాసమునకు ఎవరేమి చేయఁగలరు? నీవు చేసిన సేవ నిర్వ్యాజము; నీఋణము జన్మజన్మమునకుఁ దీఱదు." అని రెండుచేతు లెత్తి నాకు నమస్కరించినది. భర్త మొగముమీఁద తన మొగము నాన్చి, "మీ రొక్కరే వెళ్లుచున్నారా? నేను రావద్దా?" అనుచుండఁగానే హంసశరీరమును వదలెను. ఇంటివా రందఱు మూఁగిరి. దుఃఖ మాయింట వఱదలుగట్టినది. శవముతో మేము శ్మశానవాటిక చేరునంతకు-సుందరమ్మ బందరుకాలువలోఁ బడి మరణించినవార్త వచ్చినది. మేము పరువున వచ్చునప్ప

టికిఆమెనుఎవరోగట్టునఁబరుండఁబెట్టియుండిరి. ఊపిరియుండెను. ఎన్నియో చికిత్స లయినవి: ప్రయోజనపడలేదు. ఆసాధ్వీమతల్లియు భర్తతోఁ బరమపద మలంకరించినది.

శాస్త్రి నాపైఁ బఱపిన కడపటిచూపులును, సుందరమ్మ ననుఁగూర్చి చేసిన ప్రపత్తియు, నమస్కారముద్రయు శూలములై నా హృదయమును గ్రుచ్చుచున్నవి. ఐహికశిక్ష తప్పించుకొంటినేకాని ఆత్మీయముగ నేను మహాపరాధినే సుమీ!

సుందరమ్మయెడ నాకుఁ బుట్టినదుర్వృత్తివలన శాస్త్రిని, నా యనుంగుమిత్త్రుని, జంపితిని. 'చెల్లెమ్మా' యనుచుండిన నేనే సుందరమ్మ హత్యకును కారణమ నైతిని. ఇట్టి పరమవంచకునకు, ఘాతుకునకు, దురంతకునకు, ప్రపంచమునఁ దావులేదు. ఆముష్మికమునకును దూరుఁడనే. నాజీవితమునకు నేఁటితోఁ దుది చుక్క పెట్టితిని.

మా అమ్మను, నీమఱఁదలిని అన్నగారిల్లు చేర్పుము. సెలవు పుచ్చుకొందును. కడమ కర్తవ్యము నీకే వదలెదను. చేసినది చెప్పితిని.

22-9-'27. } నీ తమ్ముఁడు,
భారతము సుబ్రహ్మణ్యశర్మ."

స్వర్భంగము

మొసలికంటి హనుమంతరావుగారు

కరుగునఁ బోసిన పుత్త్రిక [దోఁచెన్
తెఱఁగునఁ బడియుండి లేవ దిగ్గునఁ
గురుతర తద్వివరము చి [గాన్.
చ్చఱచెఱువునఁ జూడ గుండె శకలంబులు

లేచి పతత్త్రములను ధూ
మాచితనీలానిలమును నార్చుచు నెగిరెన్
వీచీతరళముగా నది
మోచిన తదపూర్వభారమున నగ్గంబై.

పఱచిన తెక్కలపరువము [వ్రాలెన్
మెఱయఁగ నరి యరిగి శుష్కమేదిని
బిఱుసగు ఘనాగ్నిఁ గాలిన
చఱియయ కానోపు సరసిసలిలాగ్నివలెన్.

వాని యభాగ్యపుఁ జరణము
లానిన నెల వకట! భూదరావేగలుఠ
ద్ధ్వానానిలవిధురిత నిజ
సానుతలంబయిన పెలిరసక్షితిధరమో.

గర్జాబంధురగరో
త్సర్జితకీలాప్రదగ్ధధాతుచ్ఛన్నాం
త్రోర్జిత మారుతపటలము [గడున్.
జర్జరితము, ధూమ భస్మసంభృతముఁ

అగు నుదరాధోభాగం
బగునెట్టక్షితిధరంబొ యనఁగఁదలిర్చెన్;
పగతుఁ డటఁ బోవ, రెండవ [యెన్
జగలుఁడు నవ్వానితోవఁ జయ్యనఁ బో

మిత్త్రద్వంద్వం బిట్లు ప
తత్త్రప్రభ స్టికుసునదిని దాఁటుటమెల్లన్
శత్త్రుకృపగాఁ దలఁపక
గాత్త్రఘుఁబసననుచుఁబొంగెగరువంబడరన్.